Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 80 హైదరాబాద్ శుక్రవారం 10 - 11 - 2023 పేజీలు : 02 వెల : 04

మాజీ ఎంపీ, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఐటీ, ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఉదయం 3 గంటల నుంచి ఖమ్మంలోని ఆయన నివాసంలో తనిఖీలు

నామినేషన్ల వరద

- ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా ర్యాలీలు
- ఇబ్రహీంపట్నం, చెన్నూర్, పరకాలలో ఉద్రిక్తత
- బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు పరస్పరం రాళ్లతో దాడులు
- ఆర్మూర్ బీఆర్ఎస్ ర్యాలీలో ఉపశృతి.. మంత్రి కేటీఆర్ స్వల్ప గాయాలు
- గజ్వేల్, కామారెడ్డిలో నామినేషన్లు వేసిన సీఎం కేసీఆర్
- సిరిసిల్లా, సిద్ధిపేట్ నియోజకవర్గాల్లో నామినేషన్లు దాఖలు చేసిన కేటీఆర్, హరీశ్ రావు
- నేడు మూడు గంటలకు ముగియనున్న నామినేషన్ల ప్రక్రియ

హైదరాబాద్, తెలంగాణ వీణ : రాష్ట్రంలో నామినేషన్ల వరద పారింది. గురువారం చాలా మంచి రోజు కావడంతో ప్రధాన పార్టీలకు చెందిన అగ్రనేత లంతా ఈ రోజే నామినేషన్లు దాఖలు చేశారు. పైగా నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలతో ముగియనుంది. దీంతో ఒక రోజు ముందుగానే అభ్యర్థులంతా నామినేషన్ల ఘట్టాన్ని పూర్తి చేశారు. కాగా నామినేషన్ల దాఖలు చేసే సందర్భంగా అభ్యర్థులంతా పోటీపోటీగా ర్యాలీలు నిర్వహించారు. దీంతో ఇబ్రహీం పట్నం, చెన్నూరు నియోజకవర్గాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల శ్రేణులు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఇరుపార్టీల ర్యాలీలు పరస్పరం ఎదురుపడటంతో కార్యకర్తలు రెచ్చిపోయారు. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకు న్నారు. రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు తమ జెండా కర్రలను ఒకరిపై ఒకరు విసురుకున్నారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. అయితే సకాలంలో పోలీసులు చేరుకుని ఇరు పార్టీల కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చేసి చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఆ తరువాత పరిస్థితి కాస్త అదుపులోకి వచ్చింది. కాగా రాళ్ల దాడిలో పలువురు కార్యకర్తలకు, నేతలకు గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరస్పరం రువ్వుకున్న రాళ్లు వాహనాలపై పడటంతో పలు వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి. పోలీసుల్లో కూడా ఒకరిద్దరికి తలకు గాయమై రక్తస్రావం జరిగింది. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి నామినేషన్ వేసేందుకు ర్యాలీగా బయ లుదేరిన సమయంలో ఒకరికొకరు ఎదురుపడ్డారు. దీంతో ఇరుపార్టీలకు చెందిన నేతలు పరస్పరం తమకు అనుకులంగా నినాదాలు చేశారు. ప్రత్యర్థి పార్టీకి వ్యతిరేకంగా స్లోగన్స్ చేసుకున్నారు. దీంతో ఒక్కసారిగా పరిస్థితి అదుపుతప్పింది. పరస్పరం దాడులు చేసుకున్నారు. కేవలం పది నుంచి ఇరవై నిమిషాల స్వల్ప

మిగతా 2లో..



హస్తంలో హై అలర్ట్

- ఎన్నికల వేళ ఐటీ, ఎన్నికల నోడల్ అధికారుల దడ
- కాంగ్రెస్ నేతలే టార్గెట్ గా సోదాలు
- ఆందోళనలో ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారాస్త్రంగా మలుచుకోవాలని నిర్ణయం

హైదరాబాద్, తెలంగాణ పొలిటిక్స్ : కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థుల ఇళ్లు, కార్యాలయాలపై ఆదాయ పన్ను, ఎన్నికల నోడల్ అధికారుల వరుస దాడులు కలకలం రేపుతున్నాయి. ఎమ్మెల్యే అభ్యర్థులకు చెందిన వ్యాపార లావా దేవీలపై అధికారులు ఆరా తీస్తున్నారు. కాంగ్రెస్ నేతల ఇళ్లు, కార్యాలయాలే టార్గెట్ గా జరుగుతోన్న దాడులు ఇప్పుడు చర్చనీయాం శంగా మారాయి. ఇటీవల మహేశ్వరం అభ్యర్థి కిచ్చ న్నగారి లక్ష్మారెడ్డి ఇంటితో సహా తుక్కుగూడలోని ఆయన పార్టీ కార్యాలయంలో సోదాలు జరిపిన అధి కారులు నగదు, కీలక

మిగతా 2లో..

మైనార్టీలకు మహార్దశ!

- రూ. 4వేల కోట్లతో సంక్షేమ బడ్జెట్.. మైనార్టీ సబ్ ప్లాన్
- సబ్సిడీ రుణాలకు ఏడాదికి రూ.వెయ్యి కోట్లు
- షాదీముబారక్ కింద రూ.1.60లక్షల సహాయం
- మైనార్టీ డిక్లరేషన్‌ను ప్రకటించిన

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మైనార్టీలకు పెద్దపీట వేస్తామని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి సారి ఓటు బ్యాంకుకే పరిమితమైన మైనా ర్టీవర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మైనార్టీ మహిళల సాధికారతకు ప్రత్యేక పథకాలు అమలులోకి తీసుకువస్తామ న్నారు. గురువారం నాంపల్లి లోని హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన సభలో మైనారిటీ డిక్లరే షన్ ను విడుదల

మిగతా 2లో..

పొత్తులు ఎన్నికల వరకే

- మిత్రపక్ష కాంగ్రెస్ అధికారంలో ఉన్న లేకపోయినా పేదల పక్షాన్నే మా పోరాటం
- విధి లేని పరిస్థితుల్లోనే సీపీఐ, సీపీఎం విడిగా పోటీచేస్తున్నాయి
- కొత్తగూడెంలో సీపీఐకు సానుభూతి పెరిగింది
- కాంగ్రెస్ అభ్యర్థులపై ఐటీ దాడులు దారుణం
- టీయూడబ్ల్యూజే మీట్ ది ప్రెస్ లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి

2లో..

మళ్ళీ తెలంగాణ దే ఘన విజయం

దారి చూపిన దశాబ్ది " సంకలనాన్ని ఆవిష్కరించిన కేటీఆర్
రచయిత రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ కు అభినందన

హైదరాబాద్, తెలంగాణ వీణ : ఢిల్లీ పెద్దలు, పరాయి రాష్ట్ర గద్దల చేతిలో పావులుగా మారిన రాష్ట్ర కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎన్ని పొర్లుదండాలు పెట్టినా, మళ్ళీ తెలంగాణ దే ఘన విజయమని రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం ప్రగతి భవన్ లో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ వ్యాసాల సంకలనం"దారి చూపిన దశాబ్ది"పుస్తకాన్ని మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పదేళ్ల రాష్ట్ర ప్రగతి పథం దేశ పాలనా చరిత్రలో

మిగతా 2లో..

అలకలు.. లుకలుకలు బుజ్జగింపులు

హైదరాబాద్, తెలంగాణ వీణ : తెలంగాణాలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీలలో గోడ దూకే క్రిడను నాయకులు, కార్యకర్తలు శ్రీకారం చుట్టడంతో ఆ పార్టీల అధిష్టానం అలకలకు, లకలుకలకు, బుజ్జగిం పులకు ఓదార్పు కార్యాచరణలో నిమగ్నం అయ్యారు. ఎన్నడూ ఈ సారి జరుగుతున్న ఎన్నికల్లో జరు గుతున్న రాజకీయ పార్టీల జంపులు తార స్థాయికి చేరుకున్న తీరు పట్ల ప్రజలు హాస్యహించు కుంటున్నారు. ఏ గంటకు ఏ పార్టీ నాయకుడు ఏ పార్టీ జెండా చేత పట్టుకొని జిందాబాద్ కొడుతారో.. ఎవ్వరి నాయకత్వం వర్ధిల్లాలి అంటారో... ప్రజలు అయోమయంలో పడుతు న్నది నిజమేగా...! నేటి ఎన్నికల ప్రచారం కొన్ని ప్రధాన పార్టీలు అబద్దా లపునాదుల మీద నిలబడి ఉపన్యాసాలు ఇస్తున్న తీరును ప్రజలు ఎండా గడుతున్నారు. అన్ని ఉచితాలు ఇస్తాం అని ఉదర గోడుతున్న రాజకీయ పార్టీల మేని ఫెస్టోలు ఎలా ఆచరణ సాధ్యమని, ఎలా సాధ్యం చేస్తారో.. కూడ ప్రజలకు వివరించకుండా ప్రజలను భ్రమలు కల్పించే తీరును ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉత్పదక రంగాలు పెంచి, స్వయం ఉపాధి అవకాశలు కల్పించి ప్రతి కుటుంబం ఆర్థికంగా నీలదొక్కునేలా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఏపాలకులు ఈ ఉచిత పథకా లకి స్వస్తి పలికి అన్ని వర్గాల పేదలకు ఉచితంగా, ప్రభుత్వ విద్యా, వైద్యం, అందించాలని అన్ని వర్గాల ప్రజలు సూచిస్తున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గ్రాఫ్ రోజురోజుకి పెరిగి పోవడానికి కారణాలు మొదట తెలంగాణ కమల దళపతి గా ఉన్నా బండి సంజయ్ కుమార్ ను తప్పించడం, బి ఆర్ ఎస్, బిజెపిలు ఈ ఎన్నికల్లో మైండ్ గేమ్ ఆడుతున్నాయన్న ప్రచారం ఊపు అందుకున్న వైనం అని చెప్పుకోవాల్సిందే..! ఇందుకు సాక్షంగా బిజెపి నుంచి కిలమైన నాయకులు పార్టీని పీరాయించ డ ం. ఇది ఇలావుంటే సెలబ్రేటీలు ఈ ఎన్నికల్లో ఆయా రాజకీయ పార్టీల గెలుపుకై ప్రచారం చేసే ముందు గతంలో ప్రజలు, విద్యార్థులు, నిరు ద్యోగుల సమస్యల పట్ల ఏందుకు స్పందించలేదో జవాబు చెప్పే దమ్ము, ధైర్యంఉన్నా వారు ఈ ఎన్నికల ప్రచారంలోకి రావాలి అని ప్రజలు సవాల్ విసురుతున్నారు. రైతు బంధును కేవలం 5ఎకరాలకి పరిమితం చేయడమే కాకుండా సేద్యం చేసిన విస్తీర్ణం వరకు రైతు బంధు అమలు చేయాలి అని సర్వత్రా డిమాండ్ వస్తుంది. ఈ విధానం అమలు చేయడం వళ్ళ ఎంతో మందిరై తులకు లబద్ది చేకూరితుందని ప్రజలు అభిప్రాయప డుతున్నారు. ఏది ఏమైనప్పటికి ఈ సారి ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నది నిజమని సర్వత్రా వినిపిస్తూంది.

సొంత కారు లేదు

అఫిడేవిట్ ల సందర్భంగా తనకున్న ఆస్తులు.. అప్పుల లెక్కను చెప్పుకొచ్చారు మల్లారెడ్డి. వంద కోట్ల ఆస్తులున్న మంత్రి మల్లారెడ్డి. చేతిలో రూపాయి లేదు..

తెలంగాణవీణ, మేడ్చల్ ప్రతినిధి ; పాలమ్మా.. పూలు అమ్మా.. బాగా సంపాదించా.. కాలేజీలు పెట్టాసంటూ సినిమాటిక్ మాట్లాడుతూ.. తన మాస్ ప్రసంగాలతో అందరిని ఎంగేజ్ చేసే టాలెంట్ తెలంగాణ రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి సొంతం. తాజాగా జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉండటం తెలిసిందే. తాజాగా ఆయన తన నామినేషన్ ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా తనకున్న ఆస్తులు.. అప్పుల లెక్కను చెప్పుకొచ్చారు మల్లారెడ్డి. ఈ సందర్భంగా దాఖలుచేసిన నామినేషన్ ను చూస్తే.. ఆశ్చర్యకరమైన అంశాలు కనిపిస్తాయి. రూ.95 కోట్లకు పైనే ఆస్తులు ఉన్నట్లుగా పేర్కొన్న మల్లారెడ్డి తనకు సొంతంగా కారు లేదని.. చేతిలో రూపాయి క్యాష్ లేదని పేర్కొనటం గమనార్హం. కోట్లాది రూపాయిలు ఆస్తులు ఉన్నప్పటికీ.. చేతిలో రూపాయి క్యాష్ లేదంటూ అఫిడవిట్ లో పేర్కొన్న వైనం ఆసక్తికరంగా మారింది. మంత్రి మల్లారెడ్డి తన మొత్తం ఆస్తులు రూ.95.95 కోట్లుగా పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా సూరారం.. కండ్లకోయ.. దూలపల్లి.. జీడిమెట్ల.. గుండ్ల పోచంపల్లి.. గుండ్ల పోచారం గ్రామాల్లో వ్యవసాయ భూములు.. మైసమ్మగూడ.. ఫిరోజ్ గూడ.. బోయిన్ పల్లి.. కొంపల్లి.. అబిడ్స్ లో కమర్షియల్ భవనాలు ఉన్నట్లుగా పేర్కొన్నారు.తనపేరు మీద 41.40కోట్లు.. తన భార్య కల్పన పేరు మీద రూ.38.69 కోట్లు.. డిపెండెంట్

మిగతా 2లో..

నామినేషన్ల వరద

మొదటిపేజీ తరువాయి..
వ్యవధిలోనే రణరంగంగా మారిపోయింది. దీంతో పోలీసులు లాఠీఛార్జి చేశారు. అదుపుతప్పిన వేలాది మంది కార్యకర్తలు రోడ్లపై ఉన్న బస్సులు, లారీల అద్దాలు ధ్వంసం చేశారు. బీభత్సం సృష్టించారు. చెన్నూరు నియోజకవర్గంలో ఇలాంటి పరిస్థితి పునరావృతమైంది. ఇక్కడి ఆర్డీవో ఆఫీస్ దగ్గర తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఒకే సమయంలో నామినేషన్ వేసేందుకు బీఆర్ఎస్ చెన్నూర్ అభ్యర్థి బాల్క సుమన్, కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి రావడంతో హైటెన్షన్ నెలకొంది. బాల్క సుమన్ వాహనం లోపలికి వెళ్లడంతో ఒక్కసారిగా ఆర్డీవో కార్యాలయంలోకి కాంగ్రెస్ కార్యకర్తలు దూసుకెళ్లారు. కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ సైతం పోలీసు అధికారితో వాగ్వాదానికి దిగారు. దీంతో రెండు పార్టీల మధ్య వాగ్వివాదం చిలికి చిలికి గాలివానలా మారింది. ఒక దశలో పరిస్థితి అదుపు తప్పినట్లే కనిపించింది. పోలీసులు సకాలంలో జోక్యం చేసుకున్నారు. ఘర్షణకు దిగిన ఇరువర్గాలను చెదరగొట్టారు. దీంతో పరిస్థితి మళ్లీ అదుపులోకి వచ్చింది. అనంతరం వివేక్ వెంకట స్వామి తన నామినేషన్ దాఖలు చేశారు. అటు హన్మకొండ జిల్లా పరకాలలోనూ స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి ఒకేసారి రావడంతో కార్యకర్తలు గట్టిగా నినాదాలు చేయడంతో వివాదం నెలకొంది. పోలీసులు ఇరు వర్గాలను అదుపు చేశారు. కాగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో నిర్వహించిన బీఆర్ఎస్ ర్యాలీలో చిన్న అపశ్రుతి చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి కేటీఆర్ బయలుదేరుతుండగా.. కేటీఆర్, ఇతర నేతలు ప్రచార వాహనంపై వెళ్లారు. ఈ తరుణంలో డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో కేటీఆర్, ఎంపీ సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి కిందపడిపోయారు. సడన్ బ్రేక్ వేయడంతో వ్యాన్ రెయిలింగ్ ఊడిపోయింది. అప్రమత్తమైన కేటీఆర్ భద్రత సిబ్బంది ఆయనను పట్టుకున్నారు. దీంతో అదృష్ట వశాత్తు ఎలాంటి ప్రమాదం జరగలేదు. రెండు నియోజకవర్గాల్లో నామినేషన్ వేసిన సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సైతం నామినేషన్లు దాఖలు చేశారు. ముందుగా ాయన గజ్వేల్‌లో నామినేషన్ దాఖలు చేశారు. గజ్వేల్ సమీకృత భవనంలో ఎన్నికల అధికారులకు కేసీఆర్ నామపత్రాలు సమర్పించారు. అనంతరం బయటకు వచ్చిన కేసీఆర్ ప్రచార రథంపై వెళ్తూ.. ప్రజలకు అభివాదం చేశారు. ప్రచారరథంపై హెలిప్యాడ్ మైదానం చుట్టూ ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం కేసీఆర్ కామారెడ్డికి వెళ్లారు. మధ్యాహ్నం 2 గంటలకు అక్కడ ఆయన తన నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్లు దాఖలు చేసిన వారిలో

సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాష్ట్ర మంత్రి హరీశ్ రాను నామినేషన్ దాఖలు చేశారు. సిద్దిపేట ఆర్డీవో కార్యాలయంలో నామపత్రాలను ఆయన ఎన్నికల అధికారులకు సమర్పించారు. అంతకుముందు ఆయన కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం సిద్దిపేట చేరుకుని పట్టణంలోని పలు ఆలయాలు, దర్గా, చర్చిలో పూజలు చేసిన అనంతరం నామినేషన్ దాఖలు చేశారు. సిరిసిల్లా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మంత్రి కేటీఆర్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా ఆయన ప్రగతి భవన్ లో ప్రత్యేకంగా పూజలు చేశారు. తొలుత సీఎం కేసీఆర్, తల్లి శోభ దంపతుల ఆశీర్వాదం తీసుకున్న అనంతరం కేటీఆర్ నేరుగా సిరిసిల్లకు చేరుకుని ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేశారు. కాగా ఇటీవల ఎన్నికల ప్రచారంలో కత్తిపోటుకు గురై, ప్రస్తుతం నగరంలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ప అంబులెన్సులో వచ్చారు. అనంతరం వీల్ చైర్‌లో ఆర్ వో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఇక అంతకు ముందు కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి మంజులత స్థానికంగా ఉన్న ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి హరీశ్ రావు, పార్టీ నాయకులు హాజరయ్యారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ ,సికింద్రాబాద్ లోని నార్త్ జోన్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో నామినేషన్ వేయగా, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ లో నామినేషన్ వేశారు. సూర్యాపేట, మహబూబ్ నగర్ లో మంత్రులు శ్రీనివాస్ రెడ్డి, జగదీష్ రెడ్డి, వనపర్తి లో అభ్యర్థి మంత్రి నిరంజన్ రెడ్డి ఎడ్లబండిపై రిటర్నింగ్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు.

నామినేషన్లు దాఖలు చేసిన కాంగ్రెస్ నేతలు

పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర నుంచి, సీఎల్ పీ నాయకుడు భట్టి విక్రమార్క మదిర నియోజకవర్గం నుంచి నామినేషన్లను దాఖలు చేశారు. అలాగే కోదాడలో ఉత్తమ్ పద్మావతి నామినేషన్ దాఖలు చేశారు. ఆమె ఎలాంటి ఆర్భాటం లేకుండా భర్త ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట రాగా, ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ సమర్పించారు. సూర్యాపేట అభ్యర్థిగా రాంరెడ్డి దామోదర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే ఇస్తుందన్న నమ్మకంతో నామినేషన్ వేశానని, సూర్యాపేటతో పాటు తుంగతుర్తి, పాలేరు నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహిస్తానని స్పష్టం చేశారు. అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయింపు పై ఇంకా సస్పెన్స్ కొనసాగుతుండగానే, ఆ పార్టీ తరపున టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్న బత్తుల లక్ష్మారెడ్డి తన నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక తుంగపహాడ్ గ్రామం నుంచి వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు వెంటరాగా భారీ ర్యాలీగా బయలుదేరిన ఆయన మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ వేశారు. టికెట్ కేటాయింపు విషయం అధిష్టానం చూసుకుంటుందని చెప్పారు. అధికార పార్టీ ప్రలోభాలకు ప్రజలు లొంగవద్దని కోరారు. వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొండా సురేఖ నామినేషన్ దాఖలు చేశారు. పరకాల కాంగ్రెస్ అభ్యర్థిగా రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా నాయిని రాజేందర్ రెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ నామినేషన్ దాఖలు చేశారు. అలాగే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి బోధన్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఖమ్మం జిల్లా పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా మట్టా రాగమయి నామినేషన్ దాఖలు చేశారు. సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కేకే మహేందర్ రెడ్డి నామినేషన్ వేశారు.

బీజేపీ నేతలు సైతం

హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రత్యేక హెలికాప్టర్ లో వెళ్లి నామినేషన్ ను దాఖలు చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా రావు పద్మా అమరేందర్ రెడ్డి నామినేషన్లు వేశారు. స్టేషన్ ఘన్ పూర్ అభ్యర్థిగా విజయరామారావ్ నామినేషన్లు సమర్పించారు. కాగా బుధవారం వరకు మొత్తం 1188 మంది అభ్యర్థులు నామినేషన్ల దాఖలు చేసిన వారిలో ఉన్నారు.

మళ్ళీ తెలంగాణ దే ఘన విజయం:కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..
నూతన అధ్యాయమని అన్నారు.సాగు, సంక్షేమ, పారిశ్రామిక రంగాల్లో సీఎం కేసీఆర్ అమలుచేసిన విధానాలు అద్భుతమైన ఫలితాలనిచ్చాయన్నారు.దేశంలో ఒకటో, రెండో రంగాల్లో మిశ్రమ ఫలితాలకే క్షీర విప్లవం, హరిత విప్లవమని కాంగ్రెస్,బిజెపి సర్కార్ లు డబ్బా కొట్టుకున్నాయని,కానీ అన్ని రంగాల్లో మన తెలంగాణ రాష్ట్రం సాధించిన పదేళ్ల ప్రగతి విప్లవాన్ని బుద్ధి జీవులు ఎంత ప్రజల్లో భావవ్యాప్తి చేయాలో అర్థం చేసుకొని,భాధ్యత తీసుకోవాలని కోరారు. తన వ్యాసాల ద్వారా తెలంగాణ రాష్ట్ర పురోగతిని ఎత్తి పట్టడంతో పాటు, బిజెపి, కాంగ్రెస్ ల అమానవీయ రాజకీయ నైజాన్ని బహిర్గతం చేస్తున్న ఆంజనేయ గౌడ్ కృషి ప్రశంషనీయమన్నారు.ఆలోచన పరులు కీలకమైన ఎన్నికల సంధర్భంగా క్రియాశీల పాత్ర పోషించి,బీఆర్ఎస్ గెలుపు లో భావవ్యాప్తి కి సారధ్యం వహించాలని అన్నారు.అనంతరం ఆంజనేయ గౌడ్ సారధ్యంలో పాలమూరు గాయకుడు రేలారే ప్రసాద్ రచించి, ఆలాపించిన "గుండెకత్తుకుందమా..గులాబీ జెండా ను" పాటను సహితం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ సి రవీందర్ రావు,మాజీ ఎంఎల్ సి కర్నే ప్రభాకర్,తెలంగాణ గాయకుడు రేలారే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థుల నాలుగో జాబితాను విడుదల చేసిన బీజేపీ

తెలంగాణ వీణ , తెలంగాణ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఆరుగురు అభ్యర్థులతో బీజేపీ నాలుగో జాబితాను విడుదల చేసింది. ఖరారైన అభ్యర్థులకు ఫోన్ చేసి సమాచారం అందించింది. మొత్తం నాలుగు విడతల్లో వంద స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. జనసేనకు 8 సీట్లు కేటాయించింది. తెలంగాణలో బీజేపీ, జనసేన పొత్తుతో ముందుకు సాగుతున్నాయి. మరో పదకొండు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించవలసి ఉంది. నేడు ఖరారైన జాబితాలో... కంటోన్మెంట్ – కృష్ణప్రసాద్, నాంపల్లి – రాహుల్ చంద్ర, శేరిలింగంపల్లి – రవికుమార్ యాదవ్, మేడ్చల్ – రామచంద్ర రావు, పెద్దపల్లి – ప్రదీప్ కుమార్, సంగారెడ్డి – పులిమామిడి రాజుకు కేటాయించారు.

మల్కాజిగిరి బిఆర్ఎస్ అభ్యర్థిగా మర్రి రాజశేఖర్ రెడ్డి నామినేషన్

తెలంగాణవీణ, మల్కాజిగిరి ; మల్కాజిగిరి బిఆర్ఎస్ అభ్యర్థిగా మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా తాను పనిచేస్తానని, నీతికి, నిజాయితీకి కట్టుబడిప్రజలకు సేవ చేస్తానన్నారు. ప్రజలు స్వేచ్ఛగా మెలిగేటట్లు కృషి చేస్తానని తెలిపారు. ఇక్కడున్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఎన్నికల్లో తనను బారీ మెజార్టీ గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మర్రి మమతారెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మల్కాజిగిరి ఇంచార్జి పదం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పొత్తులు ఎన్నికల వరకే

హైదరాబాద్ బ్యూరో, తెలంగాణ వీణ : రాజకీయ అవసరాల దృష్ట్యా కాంగ్రెస్ తో పెట్టుకున్న పొత్తులు ఎన్నికల వరకేనని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి చెప్పారు. తమ మిత్రపక్ష పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా రాకపోయినా సరే పేదల పక్షాన్నే సీపీఐ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో సామాజిక న్యాయం, భూ సమస్యల పరిష్కారం నినాదంతో ముందుకు పోతామన్నారు. కాంగ్రెస్ మద్దతుతో కొత్తగూడెంలో ఎన్నికల బరిలో ఉన్న సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు ప్రజల్లో సానుభూతి పెరిగిందన్నారు. అక్కడ తమ పార్టీ గెలుపు తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం, ఆరు లక్షల పక్కాఇళ్ళు, కార్మికుల కనీస వేతనం, ప్రజా సంక్షేమం వంటి అంశాలు సీపీఐ మ్యానిఫెస్టోలో పొందుపరిచామని ఆయన చెప్పారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలలో సీపీఐ, సీపీఎం కలిసి పోటీ చేద్దామని భావించామని అయితే సీట్ల పంపకం వద్ద వచ్చిన విభేదాలతో విధిలేని పరిస్థితుల్లో విడివిడిగా పోటీ చేస్తున్నామని ఆయన తెలిపారు. సీపీఐ జాతీయ నాయకత్వ సూచన మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ తో కలిసి కొత్తగూడెం లో ఎన్నికల బరిలోకి దిగామన్నారు. తమకు ఒక ఎమ్మెల్యే, రెండు ఎమ్మెల్సీలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. ఏకపార్టీ పాలన వ్యవస్థ అంతమై, బహుళ పార్టీల పాలన ట్రెండ్ నడుస్తోన్న కారణంతో అన్ని పార్టీలు పొత్తులపై ఆధారపడి ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని, ఆ రెండు పార్టీలను ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తున్నామని ఆయన చెప్పారు. మునుగోడు ఎన్నికల సమయంలో దక్షిణాదిన బీజేపీ బలపడకూడదనే ఉద్దేశ్యంతోనే బీఆర్ఎస్ కు మద్దతు పలికామన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్లుజె) ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో చాడ వెంకట్ రెడ్డితో గురువారం మీట్ ది ప్రెస్ నిర్వహించారు. ఈ మీట్ ది ప్రెస్ ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజీద్ సమన్వయ కర్తగా వ్యవహరించగా టీయూడబ్లుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు చాడ వెంకట్ రెడ్డి సమాధానమిచ్చారు. తెలంగాణలో సిఎం కేసీఆర్ పాలనలో పౌరుల ప్రాథమిక హక్కులు అణచివేతకు గురవుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను వదిలిపెట్టి, కేవలం కాంగ్రెస్ అభ్యర్థులపైనే ఐటీ దాడులు జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ప్రజా సేవకులు కనుమరుగై, ప్రజా భక్షకులు, గూండాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు రాజకీయాల్లో ప్రాధాన్యత పోషిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులను నొక్కివేస్తున్నారని అన్నారు. అవకాశవాద రాజకీయాలు నెంబర్ ఒన్ గా నడుస్తోన్న నేపథ్యంలో పేదలు ఎన్నికల్లో పోటీ చేసి గెలవలేని పరిస్థితి నెలకొందన్నారు. అటవీ హక్కుల చట్టం, భూములు, పక్కాఇళ్ళు కోసం వామపక్షాలు పోరాటాలు చేసిందన్నారు. వామపక్షాల పోరాటంతోనే సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ వంటి చట్టాలు వచ్చాయన్నారు. కేసీఆర్ సర్కార్ ప్రజాస్వామ ప్రభుత్వం కాదని, నియంతృత్వ ప్రభుత్వం అని విమర్శించారు. లక్షా 90 వేల ఉద్యోగాలు భర్తీ కాలేదని, గ్రూప్స్ పేపర్లు లీకులు, ఇంటర్మీడియేట్ ఫలితాల్లో మార్కుల గందరగోళం జరిగిందన్నారు. కృష్ణా జలాల సమస్య ఎందుకు పరిష్కారం కావడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఉద్యమకారులను గౌరవించడం లేదని, కేసీఆర్ సర్కార్ లో ఉద్యమ ద్రోహులు మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారని ఆయన దుయ్యబట్టారు. 2008లో కాంగ్రెస్ హాయంలో కట్టిన ఎల్లంపల్లి ప్రాజెక్టు చెక్కుచెదరలేదని, కానీ సిఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల కుంగుబాటులో కేసీఆర్ సర్కార్ ప్రపంచ రికార్డు సాధించిందని ఆయన విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. భూములను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే దుర్మార్గ చర్యలు చేపట్టిందన్నారు. వరవరరావు, ప్రొఫెసర్ సాయిబాబాపై దేశ ద్రోహం కేసు పెట్టడం దారుణమన్నారు. భారత దేశంలో ప్రజాస్వామ్యం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి అయిన ప్పటికీ ఇంకా రాజద్రోహం కేసులు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మోడీ సర్కార్ మందబలంతో జమ్ము కాశ్మీర్ ను ముక్కలుగా చేసిందని చాడ వెంకట రెడ్డి మండిపడ్డారు.

హస్తంలో హై అలర్ట్

మొదటిపేజీ తరువాయి..
డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అదే సమయంలో బడంగ్‌పేట మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి ఇంట్లో సోదాలు జరిగాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోకాపేటలోని కోమటిరెడ్డి సమీప బంధువు ఇళ్లపై దాడులు చేసిన ఆయా శాఖల అధికారులు గురువారం పాలేరు నుండి బరిలో ఉన్న ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో సోదాలు జరపడం రాజకీయ దుమారాన్నే లేపింది. భవిష్యత్తులో ఇతర కీలక నేతలు, వారి బంధువుల ఇళ్లు, కార్యాలయాలపై దాడులు జరిగే అవకాశాలుండడంతో హస్తం నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఎన్నికల వేళ కొనసాగుతోన్న వరుస దాడులపై కాంగ్రెస్ నేతలతో పాటు సీపీఐ సైతం స్పందించింది. కాంగ్రెస్ నేతల ఇళ్లు, కార్యాలయాలే టార్గెట్ గా జరుగుతోన్న దాడులపై మండిపడుతున్నారు. ఇటీవల ఖమ్మం, పాలేరులో ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయా సెగ్మెంట్ల నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావును తీవ్రంగా విమర్శించిన విషయం తెలిసిందే. ఇదీలావుంటే.. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మంలోని పది నియోజకవర్గాల్లో ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేనూ అసెంబ్లీ గేటు తాకనివ్వనంటూ శపథం చేసిన పొంగులేటీ వ్యాఖ్యలు సంచలనం రేపాయి. ఈ నేపథ్యంలో ఆర్థికంగా బలంగా ఉన్న పొంగులేటీ ఓటర్లకు డబ్బులు పంచేందుకు తన, తన బంధువులు, అనుచరుల నివాసంలో భారీ మొత్తంలో నగదు దాచిపెట్టారనే ప్రచారం జరిగింది. ఈ కారణంతోనే ఐటీ, ఎన్నికల నోడల్ అధికారులు ఖమ్మంలోని ఆయన నివాసంలో దాడులు చేసినట్లుగా తెలుస్తోంది. మరోవైపు.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 35 వేల బోగస్ ఓట్లను చేర్పించారంటూ మంత్రి పువ్వాడ అజయ్‌పై ఖమ్మం సెగ్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర్ రావు ఆరోపణలు చేసిన గంటల వ్యవధిలోనే ఆయన రెండు నివాసాల్లో సోదాలు జరగడం గమనార్హం. దీనిపై స్పందించిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.. కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పి కాంగ్రెస్ నేతలను భయభ్రాంతులను గురిచేస్తున్నారంటూ బీజేపీ, బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. నేడు పొంగులేటి, నిన్న తుమ్మల, అంతకు ముందు పలువురు కాంగ్రెస్ నేతల ఇళ్ల పై ఐటీ దాడులు దేనికి సంకేతమంటూ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. అదే సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ నేతల ఇళ్లపై ఐటీ రైడ్స్ ఎందుకు జరగడం లేదని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సునామీ రాబోతోందని స్పష్టమైన సమాచారం రావడంతో మోడీ – కేడీ కేసీఆర్ బెంబేలెత్తుతున్నారన్న ఆయన ఆ సునామీని ఆపడానికి చేస్తోన్న కుతంత్రంలోనే దాడులు జరుపుతున్నారని మండిపడ్డారు. నవంబర్ 30న వచ్చే కాంగ్రెస్ సునామీలో కమలం, కారు గల్లంతవడం ఖాయమన్నారు. దాడులపై స్పందించిన ,ఏఐసీసీ మీడియా కమిటీ చైర్మన్ అజయ్ కుమార్.. ఖమ్మం లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేస్తుందనే పొంగులేటి పై ఐటీ దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఫలితాలపై కేసీఆర్ బయపడుతున్నారన్న అజయ్‌కుమార్ హాట్ లైన్ లో మోడీ తో మాట్లాడి కాంగ్రెస్ నేతల మీద ఐటీ దాడులు జరుపుతున్నారన్నారు.

మైనార్టీలకు మహార్దశ!

మొదటిపేజీ తరువాయి..
చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం రూ.2,200 కోట్లు ఉన్న మైనారిటీల సంక్షేమ బడ్జెట్‌ను రూ.4 వేల కోట్లకు పెంచుతామని హామీ ఇచ్చారు. దీంతో పాటు మైనారిటీ సబ్ ప్లాన్ ను ప్రత్యేకంగా అమలు చేస్తామన్నారు. నిరుద్యోగ మైనారిటీ యువత, మహిళలకు సబ్సిడీ రుణాల కోసం ప్రతి ఏటా 1,000 కోట్లు కేటాయిస్తామన్నారు. ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, బౌద్ధ వర్గాలకు చెందిన కొత్తగా పెళ్లయిన జంటలకు రూ.1.,60 లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. అబ్దుల్ కలాం తౌఫా–ఎ–తలీమ్ పథకం పేరిట.. ఎంఫిల్ పూర్తి చేస్తున్న ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, బౌద్ధ వర్గాలకు చెందిన మైనారిటీ యువతకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేస్తామనీ, పీహెచ్‌డీ అదనంగా, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత రూ.1 లక్ష, గ్రాడ్యుయేషన్‌కు రూ.25వేలు, ఇంటర్మీడియట్‌కు రూ.15వేలు, పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.10వేలు అందజేస్తామన్నారు. తెలంగాణ సిక్కు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ని స్థాపించి, మైనారిటీ సంస్థలలో ఖాళీలను భర్తీ చేస్తామని డిక్లరేషన్ లో పొందుపర్చారు. ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి.. ఉర్దూ మీడియంలో ఉపాధ్యాయుల నియామకాలు చేపడతామన్నారు. అలాగే మత పరమైన హక్కులు, సంస్కృతి రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. మసీదు ఇమామ్‌లు, మౌజన్‌లు, ఖాదీమ్‌లు, పాస్టర్‌లతో పాటు అన్ని మతాల పూజారులకు నెలకు రూ. 10వేల నుండి రూ. 12వేల గౌరవ వేతనం అందజేస్తామన్నారు. అతిముఖ్యమైన.. వక్ఫ్ బోర్డుకు చెందిన భూమి, ఆస్తి రికార్డులను డిజిటలైజ్ చేస్తామని, ఆక్రమణకు గురైన వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకుంటామని ప్రకటించారు. ముస్లిం, క్రిస్టియన్ శ్మశాన వాటికల కోసం భూములు, ఇళ్లు లేని మైనారిటీ కుటుంబాలందరికీ ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇంటి స్థలం, దాని నిర్మాణానికి రూ.5 లక్షల సహాయం అందజేస్తామని డిక్లరేషన్ లో పొందుపర్చారు. అలాగే సెట్విన్, నైపుణ్యాభివృద్ధి శిక్షణను పునరుద్ధరించి.. పాత నగరంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ని ఏర్పాటు చేస్తామని డిక్లరేషన్‌లో ప్రకటించారు. ఈ సభలో ఏఐసీసీ కార్యదర్శి మన్సూర్ అలీఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, సీనియర్ ఉపాధ్యక్షులు జాఫర్ జవీద్, సునీతా రావ్, అనిల్ యాదవ్ పాల్గొన్నారు.

సొంతకారు లేదు

మొదటిపేజీ తరువాయి..
స్థిరాస్తులుగా పేర్కొన్నారు. తమ చరాస్తుల విలువ రూ.5.7 కోట్లుగా పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో రూ.7.5 కోట్ల అప్పులు ఉన్నట్లుగా పేర్కొన్నారు.

నామినేషన్లు దాఖలు చేసి ప్రముఖుల్లో ... దాఖలుచేసిన అఫిడవిట్ లో పేర్కొన్న ఆసక్తికర విషయాల్ని చూస్తే మంత్రి గంగుల కమలాకర్ పలు సంస్థల్లో తనకు వ్యాపార భాగస్వామ్యం ఉన్నట్లుగా పేర్కొన్నారు. తన మొత్తం ఆస్తులు రూ.34.08 కోట్లుగా పేర్కొన్నారు. ఇందులో రూ.7కోట్ల విలువైన బంగారు ఆభరణాలు ఉన్నట్లుగా పేర్కొన్నారు. రూ.11.53 కోట్ల చరాస్తులు ఉన్న గంగుల.. తన సతీమణి పేరు మీద రూ.7.87 కోట్ల ఆస్తి ఉన్నట్లుగా వెల్లడించారు. తమ స్థిరాస్తుల విలువ రూ.13.97 కోట్లుగా.. భార్య పేరుతో రూ.82.7 లక్షల విలువైన ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లుగా పేర్కొన్నారు. మొత్తం రూ.50.63 లక్షల అప్పులు ఉన్నట్లుగా పేర్కొన్నారు. నాగర్ కర్నూలు బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్ధన్ రెడ్డికి రూ.112.23 కోట్ల ఆస్తులు ఉన్నట్లుగా వెల్లడించారు. కోరుట్ల నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్న ధర్మపురి అర్వింద్ తన ఆస్తుల గురించి పేర్కొంటూ రూ.107.4 కోట్లుగా వెల్లడించారు. అదే సమయంలో తనపై 17